పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# శివరాత్రి బలివే ఉత్సవాలలో విషాదం

## ముగ్గురు మృత్యువాత - క్యూలైన్లో నిలబడి సొమ్మసిల్లిపడి ఒకరు మృతి - తమ్మిలేరులో స్నానం చేస్తూ నీట మునిగి మరో ఇద్దరు మృతి



ముసునూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ముసునూరు మండలం బలివే తిరుణాల మహోత్సవాల్లో అపశృతి జరిగింది , ముగ్గురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఏలూరు పట్టణానికి చెందిన బుర్రె అన్నవరం(45) దేవుని దర్శనం కోసం క్యూ లైన్ లో నిలబడి కళ్ళు తిరుగు పడిపోయిన కారణంగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణ చేశారు. తమ్మిలేరులో స్నానం చేస్తూ నీటిలో మునిగిపోయి ఇద్దరు యువకులు మృతి చెందారు. లింగపాలెం మండలం తిమ్మక్కపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వరుసకు సోదరులైన, బలివే తిరునాళ్లకు వచ్చిన పేరిచర్ల మురళి(20), పేరిచర్ల ముని కుమార్(18) గా అధికారులు గుర్తించారు. మృతదేహాలకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలి పోరుకు బ్యాలెట్ తీర్పు....

- ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నేడు పోలింగ్....
- మొత్తం ఓటర్లు 3.15 లక్షల మంది...
- పశ్చిమ కాకినాడ జిల్లాల్లో అధికం..
- అల్లూరి జిల్లాలో అత్యల్పం
- గమ్యం చేరిన బ్యాలెట్లు
- లోకల్ హాలిడే పైనే గందరగోళం .





**ప్రభాత వార్త...ఉమ్మడి పశ్చిమగోదావరి :** దాదాపు నెల రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన ప్రచారం ముగిసి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యత్వానికి బ్యాలెట్ తీర్పు వరకు వచ్చింది. గురువారం జరిగే పోలింగ్ కొరకు అధికారులు సర్వం సిద్ధపరిచారు. బ్యాలెట్ లో 35 మంది ఉన్న ప్రధాన పోటీ పేరా భత్తుల రాజశేఖర్ దిద్ల వీర రాఘవులు మధ్యనే ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఇద్దరూ కూడా ఎవరికి అందుబాటులో ఉన్న బలగాలతో గట్టిగా ప్రచారం జరిపారు. ఓవైపు కూటమి మరోవైపు ఉద్యోగులు టీచర్లు వామపక్షాలు మధ్య మండలి ఎన్నిక ప్రచారం జరిగింది. ప్రచారంలో మరో నలుగురైదుగురు అభ్యర్థులు గట్టిగా ఓటర్ల వద్ద తమ వాణి వినిపించారు.

**ఏలూరు జిల్లాలో**

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు జిల్లా పరిధిలో 42,282 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 24,704 మంది, మహిళలు 17,571 మంది, ట్రాన్స్ జెండర్లు 7గురు ఉన్నారు. వీరు ఓటుహక్కు వినియోగించుకునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుకునూరు జిల్లా పరిషత్ పాఠశాల(పోలింగ్ కేంద్రం నెం. 249), వేలేరుపాడు జిల్లా పరిషత్ పాఠశాల(250), జీలుగుమిల్లి జెడ్పి హైస్కూల్(251), బుట్టాయిగూడెం లోజెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(252,253), పోలవరంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(254, 255), కొయ్యలగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోరెండు పోలింగ్ కేంద్రాలు(262, 263), జంగారెడ్డిగూడెంలో జెడ్పిబాలుర హైస్కూల్లోనాలుగు పోలింగ్ కేంద్రాలు(264,265, 266,267), జంగారెడ్డిగూడెం శ్రీమతి గద్దే లక్ష్మీనరసమ్మ జెడ్పి బాలికల పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు(268,269,270), టి. నర్సాపురంలో జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(271,272), చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు(273,274,276), చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం(275), లింగపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(277, 278), కామవరపుకోట జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(279,280), ద్వారకాతిరుమలలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(281,282), ద్వారకాతిరుమల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(283), ఉంగుటూరు జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(318,319), ఉంగుటూరు కమ్యూనిటీ హాలులో ఒక పోలింగ్ కేంద్రం(320), భీమడోలు యంపిపి పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(321,323), భీమడోలు గ్రామ పంచాయితీ ఆఫీసులు ఒక పోలింగ్ కేంద్రం(322), పెదవేగి జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(324,325), పెదవేగి యంపిపి స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రం(326,327), పెదపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో రెండు పోలింగ్ కేంద్రాలు(328,329), పెదపాడు యంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(330), ఏలూరు గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(331,332,333,334), ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు(335,335ఎ,336,336ఎ,) ఏలూరు రూరల్ గుడివాకలంకలో యంపిపి ఎలిమెంటరీ పాఠశాల ఒక పోలింగ్ కేంద్రం(337), ఏలూరు అశోక్ నగర్ లో ఎస్ పి డిబిటి జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(338,339), ఏలూరు సెయింట్ జేవిఆర్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(340,340ఎ), ఏలూరు సెయింట్ జేవిఆర్ ప్రైమరీ స్కూల్ లో మూడు పోలింగ్ కేంద్రాలు(341,341ఎ, 342), ఏలూరు లక్ష్మీవారపుపేట ఎఆర్ డిజికె మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(343,344,345,346), దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి జెడ్పి హైస్కూల్ లో రెండు పోలింగ్ కేంద్రాలు(347,348), దెందులూరు యంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(349), నిడమర్రు ఎస్ జిజి కెఆర్ జెడ్పిహెచ్ స్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం(పోలింగ్ స్టేషన్ నెం. 350) ఏర్పాటు చేశారు. పశ్చిమగోదావరిలో పశ్చిమగోదావరి జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రెవెన్యూ అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికకు అవసరమైన పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 70,052 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 39,863 మంది పురుషులు కాగా, 30,187 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 93 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో భీమవరం డివిజన్లో 29, నరసాపురం డివిజన్లో 33, తాడేపల్లిగూడెం డివిజన్లో 31 పోలింగ్ కేంద్రాలు ఉ న్నాయన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్దా ఎన్నికల కమిషన్




నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద సిసి కెమేరాల ద్వారా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, దీంతోపాటు పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తారని తెలిపారు. ఫిబ్రవరి 27 గురువారం ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లు ప్రభుత్వం నిర్దేశించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తి

# వేంగి క్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాలు

## ఆలయ కమిటీ చైర్మన్ కొండపావులూరి శ్రీనివాసరావు

**ఏలూరు రూరల్, ఫిబ్రవరి-25, ప్రభాతవార్త:** ఏలూరు జిల్లా పెదవేగి మండలం పెదవేగి వేంగి క్షేత్రంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొండపావులూరి శ్రీనివాసరావు తెలియజేశారు. వేంగి క్షేత్రంలో మంగళవారం స్వామివారికి నిశ్చాత్తన, అభిషేకం మరియు స్వామివారి అమ్మవార్లకు పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెను చేయుట, పెదవేగి గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి వారి పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన పార్వతీ పరమేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం, వరపూజ, లింగోద్భవ కాలంలో స్వామి వారికి శేష పంచామృత



పుష్పాభిషేకం, గురువారం నిత్యాచరణ అభిషేకములు మరియు కళ్యాణ ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలియజేశారు. సుమారు నాలుగువేల సంవత్సరాల చరిత్ర కలిగిన వేంగి క్షేత్రంలో మహాశివరాత్రి కల్యాణ మహోత్సవములను ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మరియు సభ్యులు తెలియజేశారు. ఆదివారం ఉదయం పది గంటలకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు కొండపావులూరి శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్, ఆలయచ్చకులు బ్రహ్మశ్రీ తిప్పా భట్ల సుబ్రహ్మణ్యం శర్మ తెలియజేశారు.

# భైరవ స్వామివారికి భస్మాభిషేకం

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :భీమవరం రెండో పట్టణంలోని స్వయంభూ శ్రీభైరవ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా భస్మాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రభాకర్ శేషు శర్మ ఆధ్వర్యంలో సుంకర వారి కుటుంబ సభ్యులచే స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద మంత్రాలతో పూజ చేసి సాంప్రదాయ బద్ధంగా భస్మాభిషేకం నిర్వహించారు. శివుడిని భక్తితో కొలిస్తే కోరికలను నెరవేరుస్తారని, అయన అభిషేక ప్రియుడని అందుకే భక్తులు కచ్చితంగా శివుడిని అభిషేకాలు చేస్తారని సుంకర కుటుంబ సభ్యులు అన్నారు. అనంతరం అన్నపూర్ణ దేవి అమ్మవారికి పసుపు కుంకుమలతో కుంకుమార్చన, వివిధ రకాల పుష్పాలతో పూజలు చేసి అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సుంకర రవి, లక్ష్మి దంపతులు, సుంకర బాబురావు, సుంకర గణపతి, సుంకర కొండ, సుంకర కనక ప్రసాద్, సుంకర ముసలయ్య, సుంకర వెంకటేశ్వరరావు, సుంకర మాణిక్యాలరావు, సుంకర బోస్, సుంకర శ్రీనివాస్, సుంకర భగవాన్, సుంకర కేశవ దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే ఎమ్మెల్సీ పోలింగ్, 2,132 ఎమ్మెల్సీ ఓటర్లు

పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త:: పెనుమంట్ర మండలంలోని మూడు బూత్ లలో ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, మొత్తం 2,132 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని సంబంధిత అధికారులు బుధవారం పెనుమంట్రలో తెలిపారు. మండలంలోని బ్రాహ్మణచెర్వులోని మండల పరిషత్ పాఠశాలలో రెండు బూత్ లు, పెనుమంట్ర ఆర్ఏ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక బూత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం మూడు బూత్ లలో బ్రాహ్మణ చెరువు 408 నంబర్ బూత్ లో 710 మంది ఓటర్లు, 409 నంబర్ బూత్ లో 713 ఓటర్లు, పెనుమంట్ర బూత్ నెంబర్ 410 లో 709 ఓటర్లు ఉ న్నారు. పి.ఓ.లుగా విద్యా శాఖకు చెందిన అధికారులు ఉంగరాల నాగేశ్వరరావు, జి.వరలక్ష్మి,బి. సత్యనారాయణ లను నియమించినట్టు వారు తెలిపారు.




## - 2 లక్షల మంది పైగా భక్తులు తమ్మిలేరులో పుణ్యస్నానాలు





**ముసునూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** హర హర శంభో శంకర నాదంతో బుధవారం శివాలయాలు మారుమ్రోగాయి. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనాలతో దేవాలయాలు కిటకిటలాడాయి. దక్షిణ కాశీగా పేరుగాంచిన ముసునూరు మండలం బలివే పుణ్యక్షేత్రంలో లక్షలాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణ, ఖమ్మం జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బలివే గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్ర నదిగా పేరుగాంచిన తమ్మిలేరులో పితృదేవతలకు పిండ ప్రధానం చేశారు. స్వర్గస్తులైన వారి కుటుంబ సభ్యులకు పత్రాలు సమర్పించి, వేద పండితులచే వేద మంత్రోచ్చారణలతో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తమ్మిలేరులోనికి వెళ్లి ప్రతి ఒక్కరు పుణ్య స్నానాలు ఆచరించారు. ప్రతి ఏడాది తమ్మి లేరు లో దాతల సహకారంతో దేవాదాయ అధికారులు పైపులకు రంధ్రాలు చేసి జల్లు స్నానాలు భక్తులు ఆచరించే విధంగా ఏర్పాటు చేసేవారు. సుదూర ప్రాంతాల నుంచి బలివే తీర్థానికి వచ్చిన భక్తులు తమ్మిలేరులో పవిత్ర స్నానం ఆచరించినందుకు అవసరమైన నీరు లేకపోవడంతో జల్లు స్నానాల ద్వారా భగవంతుని తలుచుకుని మొక్కుబడిగా స్నానం ఆచరించి అసంతృప్తిగా వెళ్లిపోయేవారు. గతంలో స్నానమాచరించే ప్రదేశంలో సరైనటువంటి వసతులు లేకపోవడం వలన భక్తులు ఎంతో ఇబ్బందులు అనుభవించేవారు. ప్రత్యేకంగా మహిళలకు అవసరమైన బట్టలు మార్పిడి చేసుకునే సమయంలో ఏ విధమైన సరైన వసతులు ఉండేవి కావు. దీంతో వారు చాలా ఇబ్బంది పడేవారు. తమ్మిలేరు ప్రాంతమంతా బురదమయంగా ఉండి వచ్చిరాని సాగర్ జలాలతో భక్తులకు అసౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే తమ్మిలేరు వద్ద ప్రత్యేక ఘాట్ లను నిర్మించడం వలన భక్తులు సౌకర్యంతంగా స్నానాలు ఆచరించారు. తమ్మిలేరులో కూడా భక్తులకు బురద అంటకుండా ఘాట్ లన్ని సిమెంటు చేయడం వలన సౌకర్యవంతంగా ఉందని పలువురు భక్తులు అంటున్నారు. తమ్మిలేరులో తిరుణాల మహోత్సవాలు నిర్వహించడానికి10 రోజులు ముందుగానే ఈ ఏడాది తమ్మిలేరు లోనికి నీరు వచ్చింది. నీరు ఎగువ ప్రాంతానికి పోకుండా శ్రీరామలింగేశ్వర దేవస్థానం భక్తులు స్నానాల ఆచరించే ఘాట్లు వద్ద నిలువ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండటం వల్ల అధికారులు నీటిని నిల్వ చేశారు. ఒక స్థాయి దాటి అంతేకాకుండా బాగా ఎక్కువ వచ్చిన నీటిని మాత్రమే ఎగువ ప్రాంతానికి పంపిణీ చేశారు. ఈ కారణంగా బలివే లో పుష్కలంగా నీరు ఉండటం వలన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది. కృష్ణ, గోదావరి నదుల తరహాలో స్నానాల ఘాట్లు ఉన్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం వద్ద దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ బాబు, ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ కిషోర్, నూజివీడు డి.ఎ.స్పీ కే.వి .వి .యన్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో పోలీసులు పగడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. నూజివీడు, ఏలూరు ఆర్టీసీ డిపోల నుంచి బస్ సర్వీస్ లో ఏర్పాటు చేయగా సర్వీసులు ఏర్పాటు చేయగా లక్షలాదిమంది పుణ్యక్షేత్రానికి చేరుకుని శ్రీ భలే రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నూజివీడు నుంచి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఆర్ అండ్ బి రహదారి గోతులు మయంగా ఉ ండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు పక్క మార్జిన్లు మట్టితో సరి చేయడం వల్ల వాహనాలు వెళ్లే వేగానికి దుమ్ము కళ్ళల్లో పడి భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురైనారు. రహదారి మార్గం సక్రమంగా లేకపోవడంతో భక్తుల ప్రయాణం కూడా నెమ్మదిగా కొనసాగింది. దీంతో ట్రాఫిక్ సమస్య బాగా ఎక్కువైంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం2 గంటల వరకు గోపవరం గ్రామం నుంచి బలివే పుణ్యక్షేత్రం వరకు దాదాపు 12 కిలోమీటర్లు ట్రాఫిక్కు స్తంభించిపోయింది. అడుగున పోలీసులు భక్తులకు సహకరించి ట్రాఫిక్కు ను క్రమబద్ధీకరణ చేశారు. ఉత్సవాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ లు పర్యవేక్షణ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు దర్శించుకునే సమయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.



# తాడువాయిలో మహాశివరాత్రి మహోత్సవములు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రాతఃకాల నుంచి రుద్రాభిషేకములు,విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పునూతల పుల్లారావు, పాపోలు వెంకట శ్రీనివాస్, కాసారపు వెంకటరమణ భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయించారు. స్వామివారిని జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తహసిల్దార్ స్లీవ జోజి, ఎస్ ఐ షేక్ జబీర్ భక్తులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. దేవాదాయ ప్రధాన అర్చకులు కాళ్ళకూరి రవికుమార్ శర్మ తదితర అర్చక బృందం భక్తులతో పూజలు చేయించారు. స్వామివారిని దర్శించుకొన్న ప్రముఖుల్లో కల్లూరి రాధాకృష్ణ, పిన్నమనేని నాని, ఎస్ ఎస్ ఇస్మాయిల్, ఎంపీటీసీ పొడపాటి నందిని,కనికళ్ళ ప్రసాద్,పొన్నగంటి అనిల్,ఉప సర్పంచ్ కొడవటి వెంకటేశ్వరరావు తదితరులున్నారు. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుండి డిఎం గంగాధరరావు తాడువాయికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం అధిక సంఖ్యలో వాహనములు రావటంతో కొంతసేపు ట్రాఫిక్ కు అవాంతరం ఏర్పడి, భక్తులు ఇబ్బంది పడ్డారు. రాత్రి కళా ప్రపూర్ణ గండికోట రాజేష్ శిష్య బృందం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, శ్రీ సాయి భక్త గానలహరి(ఆర్కెస్ట్రా) కార్యక్రమాలు జరిగాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో శివరాత్రి మహోత్సవములు తాడువాయిలో ప్రారంభమైన, ఆ శాఖ అధికారులు కాని సిబ్బంది కాని ఇక్కడ లేకపోవడం విశేషం. పోలీసు వారి ఔట్ పోస్టు, తాడువాయి పి హెచ్ సి వారు ఉచిత వైద్య శిబిరంను సచివాలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.



## కొప్పరు చెరువులో గోవా మద్యం పోలీసుల అదుపులో నలుగురు

ప్రభాతవార్త నర్సాపురం : మండలంలోని కొప్పర్రు గ్రామంములో ఎక్సైజ్ అధికారులు దాడి చేసి ఓ చెరువులో దాచిఉంచిన 4వేల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వైకాపాకు చెందిన ఓ ముఖ్య నాయకుడు కూడా ఇందులో ఉన్నారని ప్రచారం జరుగుతుంది. గోవా నుంచి దిగుమతి చేసుకున్న ఈ సీసాలను ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఎక్సైజ్ అధికారులకు సమాచారం రావడంతో మెరుపు దాడి జరిపారు.



మండలంలోని లక్ష్మనేశ్వరంలో జరిగిన శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు. స్వామివారిని దర్శించుకునే రథోత్సవంలో పాల్గొన్నారు. : ప్రభాతవార్త నరసాపురం





# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు
## రూ. 5.20 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

తణుకు, ఫిబ్రవరి 26(ప్రభాత వార్త): తణుకు పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుణ్ని అరెస్టు చేసినట్లు తణుకు పట్టణ సీఐ ఎన్.కొండయ్య తెలిపారు. బుధవారం తణుకు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తాళం వేసి ఉన్న ఇళ్లు లక్ష్యంగా చేసుకుని పగలు సమయాల్లో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న పెనుగొండ శివారు బాబూజీపాలెంనకు చెందిన తానేటి ఆశీర్వాదం అనే టక్కను అరెస్టు చేసినట్లు చెప్పారు. తణుకు పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన నాలుగు ఆస్తి నేరాలకు సంబంధించిన కేసులో ఆశీర్వాదం నిందితుడని సీఐ తెలిపారు. పాత నేరస్తుడైన ఆశీర్వాదంపై పెనుగొండ పోలీసు స్టేషన్‌లో సస్పెక్టెడ్ షీట్ ఉండగా 2008 నుంచి తణుకు, తణుకు రూరల్, ఇరగవరం, పాలకొల్లు, రాజమండ్రి జీఆర్‌పీ స్టేషన్ల పరిధిలో సుమారు 40 కేసుల్లో అరెస్టు అయ్యి అనేక పర్యాయాలు జైలుకు వెళ్లి జైలు శిక్ష అనుభవించినప్పటికీ ఎలాంటి మార్పు రాకపోగా గత ఏడాది నవంబర్ 6న తణుకు సబ్ జైలు నుంచి విడుదల అయిననాటి నుంచి మరోసారి దొంగతనాలకు పాల్పడుతుండటంతో నిఘాపెట్టి నిందితుణ్ని అరెస్టు చేసినట్లు



వివరించారు. నిందితుడి వద్ద సుమారు రూ. 5.20 లక్షల విలువైన 69.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 1144 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఈ కేసులో సహకరించిన పట్టణ ఎస్సై కె.శ్రీనివాస్, ఏఎస్సై బి.పోలయ్యకాపు, హెడ్‌కానిస్టేబుల్ ఎంవీవీ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు టి.రవి, షేక్ అక్బర్, డి.వెలగేశ్వరరావు, ఎం.శివాజీ, పి.రాంబాబులను సీఐ కొండయ్య అభినందించారు.

# ధర్మ లింగేశ్వర స్వామికి పోటెత్తిన ప్రజలు

లింగపాలెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త... లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో శ్రీ ధర్మ లింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. స్థానికులే కాకుండా మండలంలోని పలు గ్రామాలకు చెందిన శివ భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రికి బలివే శివాలయానికి వచ్చే భక్తులు ఈ ధర్మాజీగూడెంలోని ధర్మ లింగేశ్వర స్వామిని దర్శించుకుంటారు. శివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం, రుద్ర హెూమాలు నిర్వహించారు.



## చిర్రి చారిటబుల్ ట్రస్ట్ వారు రూ. 50 వేలు ఆర్థిక సహాయం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: బుట్టాయగూడెం – ఐటీడీఏ గిరిజన సంప్రదాయ కొమ్ము రేల నృత్య కళాకారులను ప్రోత్సహిస్తూ కామయ్యకుంట గ్రామంలో నృత్య బృందం లీడర్ కొమరం కన్నమ్మ కి చిర్రి చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.50 వేలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తనయుడు హర్షవర్ధన్ అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ , పంచాయతీ సర్పంచ్ , ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భద్రకాళి వీరేశ్వరా స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలరాజు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: పోలవరం మండలం పట్టిసంలో వెంచేసిన శ్రీశ్రీశ్రీ భద్రకాళి వీరేశ్వరా స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినం సందర్భగా స్వామీ వారిని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,కుటుంబ సభ్యులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కారటం సాయి, కార్యదర్శి గడ్డమనుగు రవి,మండలాల జనసేన ప్రెసిడెంట్స్ గునిపర్తి చిన్ని , పసుపులేటి రాము, తోట రవి కుమార్, ఎన్డీఏ కూటమి పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# చాట్రాయి శివాలయానికి పోటెత్తిన భక్తులు



చాట్రాయి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. శివరాత్రి పర్వదినం కావడంతో ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు భారీగా తరలిరాగా స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు గావించారు. పురాతన చరిత్ర కలిగిన దేవాలయం కావడంతో భక్తులు చాట్రాయి మండలం నుండే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గ్రామాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానాల చెరువులో తగినన్ని నీరు ఉండటంతో పాటు ఆలయ కమిటీ జల్లు స్థానాన్ని కూడా ఏర్పాటు చేయటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పిండ ప్రదానాలు గావించారు.

# ఘనంగా మహాశివరాత్రి కల్యాణ మహెూత్సవ వేడుకలు

ఏలూరు టౌన్, ఫిబ్రవరి 26,ప్రభాత వార్త : ఏలూరు స్థానిక పత్తే బాధ లో వేంచేసి ఉన్న శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము లో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శివరాత్రి మహెూత్సవాలకు ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, 37వ డివిజన్ కార్పొరేటర్ నాయుడు సోమేశ్వరుడు శారద దంపతులు పాల్గొన్నారు. శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి కి ఉదయం నాలుగు గంటల నుండి అభిషేకములు, జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. జాస్తి మల్లికార్జునుడు రేణుకా దేవి దంపతులచే శివ జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిహెచ్ కిరణ్ కుమార్,ఇందిరా దంపతులచే శ్రీ చౌడేశ్వరి సహిత రామలింగేశ్వర స్వామి వారికి శాంతి కల్యాణం అతి వైభవంగా నిర్వహించారు. లింగోద్భవ కాలంలో చౌడేశ్వరి సైత రామలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వాహ అధికారి నల్లూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకి ఎటువంటి ఆటంకం లేకుండా క్యూలైన్లు, మంచినీటి సదుపాయం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి మహెూత్సవాల్లో పాల్గొన్న బడేటి చంటి

ఏలూరు టౌన్, ఫిబ్రవరి, 26, ప్రభాత వార్త : పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతిపథంలో నడవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు అగ్రహారంలోని శ్రీ అన్నపూర్ణా సమేత ప్రతాప విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం, పవర్ పేటలోని శ్రీ కాశీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయాలను ఆయన సందర్శించారు. స్వామివార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివారి చిత్రపటాలను అందజేసి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మహాశివుని ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చూడాలని దేవుణ్ని కోరుకున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వందనాల శ్రీనివాస్, ఆర్నేపల్లి తిరుపతి, మారం హనుమంతరావు, అమరావతి అశోక్, తూతా శ్రీనివాస్, గంటా శ్రీకృష్ణ సత్య శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివలయాలు



అత్తిలి – ఫిబ్రవరి 26 ( ప్రభాత వార్త ):అత్తిలి :అత్తిలి మండలం లో మహాశివరాత్రి పర్వ భక్తులతో కిటకిటలాడిన శివలయాలు . అత్తిలి – ఫిబ్రవరి 26 ( ప్రభాత వార్త ):దినం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి అత్తిలి లో ప్రసిద్ధి చెందిన ఉ మాసిద్దేశ్వరస్వామి ఆలయం లో తెల్లవారు ఝామునుండి భక్తులు వరుసలలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం లో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసారు బుధవారం రాత్రి స్వామివారికి కళ్యాణం చేసారు .

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: స్థానిక మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్, ఇంజనీరింగ్ విభాగం ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కొరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుండి మార్చి 6వ తేదీ వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ నెల 28వ తేదీన జంగారెడ్డిగూడెం పట్టణంలోని కొవ్వూరు రోడ్ లో ఉన్న గౌడ్ సంఘం బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష రాజకీయపార్టీలు, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మున్సిపల్ కార్మికులకు మద్దతు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కూనపాముల విగ్నేష్ కోరారు .

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



అత్తిలి – ఫిబ్రవరి 26 ( ప్రభాత వార్త ):తణుకు సంత మార్కెట్ వద్ద గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం నందు మహాశివరాత్రి సందర్భంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పెండ్లి కుమారుని గాను, అమ్మ వారిని పెండ్లి కుమార్తె గా అలంకరించారు. మధ్యాహ్నం స్వామి వారి గ్రామోత్సవం జరిగినది. సాయంకాలం స్వామివారి కల్యాణ మహెూత్సవం అత్యంత వైభవోపేతంగా జరిపారు. స్వామివారి ప్రసాద వితరణ పట్టణ స్వర్ణకార సంఘము ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణం ఆలయ చైర్మన్ తమిరి శ్రీనివాస్ దంపతులు, బెజ్జంకి రామారావు దంపతులు నిర్వహించారు. అధ్యక్షులు నాగమల్లి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కోరుమిల్లి సుబ్బారావు, కోశాధికారి వెండి శ్రీను ,స్వర్ణకార సంఘ కుటుంబీకులు ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ ధర్మకర్త మండలి తదితరులుపాల్గొన్నారు.

## అత్తిలి మండలం లో 2267 మంది పట్టభద్రులు .



అత్తిలి – ఫిబ్రవరి 26 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం లో పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి మూడు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు. అత్తిలి డిగ్రీ కళాశాలలో మూడు పోలింగ్ బూత్ లకు సంబంధించి 1334 మంది పురుషులు 928 మంది స్త్రీలు ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. .



నరసాపురం మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య.
ప్రభాతవార్త నరసాపురం

# శివ భక్తులకు వాసవి సేవలు

ప్రభాతవార్త నరసాపురం : మహా శివ రాత్రి సందర్భంగా వాసవి క్లబ్ ద్వారా స్థానిక శివాలయం లో 60కేజీలు పులిహెూర, వాటర్ పాకెట్స్, సాయిబాబా గుడి వద్ద అప్పన శ్రీదేవి గారు, వాసవి క్లబ్ సంయుక్తంగా మజ్జిగ, పానకం, జగన్నాధ స్వామి గుడి వద్ద నవీన్ ఫ్రెండ్స్ మరియు వాసవి క్లబ్ సంయుక్తంగా దద్ధోజనం, పానకం, మజ్జిగ వితరణ చేసినాము. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్. నూలి శ్రీనివాస్, సెక్రటరీ. కె . బాబ్జి, ట్రెజరర్ కె . బాలకృష్ణ మెంబెర్స్ అప్పన ఫణి, సుబ్బారావు, కాశీ, నవీన్, తులసి, శ్రీదేవి ఇతర మెంబెర్స్ పెద్దఎత్తున పాల్గొన్నారు.




## వేంగి క్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి కల్యాణ మహెూత్సవాలు

ఏలూరు రూరల్, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త : ఏలూరు జిల్లా పెదవేగి మండలం పెదవేగి వేంగి క్షేత్రంలో మహాశివరాత్రి కళ్యాణ మహెూత్సవాలు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొండపావులూరి శ్రీనివాసరావు తెలియజేశారు. వేంగి క్షేత్రంలో మంగళవారం స్వామివారికి నిశ్చాత్తన, అభిషేకం మరియు స్వామివారి అమ్మవార్లకు పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెను చేయుట, పెదవేగి గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి వారి పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన పార్వతీ పరమేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహెూత్సవం, వరపూజ, లింగోద్భవ కాలంలో స్వామి వారికి శేష పంచామృత పుష్పాభిషేకం, గురువారం నిత్యాచరణ అభిషేకములు మరియు కళ్యాణ ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలియజేశారు. సుమారు నాలుగువేల సంవత్సరాల చరిత్ర కలిగిన వేంగి క్షేత్రంలో మహాశివరాత్రి కల్యాణ



మహెూత్సవములను ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మరియు సభ్యులు తెలియజేశారు. ఆదివారం ఉదయం పది గంటలకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు కొండపావులూరి శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్, ఆలయచ్చుకలు బ్రహ్మశ్రీ తిప్పా భట్ల సుబ్రహ్మణ్యం శర్మ తెలియజేశారు.

# మండలి పోరుకు బ్యాలెట్ తీర్పు....

చేయడానికి మొత్తం 585 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరిలో 117 మంది చొప్పున ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 234 మంది పోలింగ్ అధికారులు, 117 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒక ఏపిఓ, ఇద్దరు అదనపు పోలింగ్ అధికారులు, ఒక సూక్ష్మ పరిశీలకులను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్‌డిఓ కార్యాలయాలవద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నరసాపురం, భీమవరం డివిజన్లో 6 రూట్లు చొప్పున, తాడేపల్లిగూడెం డివిజన్లో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో రూట్ పర్యవేక్షణకు ఒక రూట్ ఆఫీసర్, ఒక సెక్టార్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. ఆర్‌డిఓ కార్యాలయాలవద్ద పోలింగ్ సిబ్బందికి బుధవారం ఉదయమే ఎన్నికల సామగ్రిని అందజేయడం జరిగిందని, బస్సుల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లరన్నారు. ఈ ప్రక్రియను ఎంఎల్‌సి ఎన్నికలకు ఏఆర్‌ఓగా వ్యవహరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, ఆయా డివిజన్ల ఆర్‌డిఓలు పర్యవేక్షణలో పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# వరికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలి

పోడూరు, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: ప్రస్తుతం కుదురు, పొట్టదశలో ఉన్న వరిపంటకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రామాంజనేయులు సాగునీరు ఎద్దడి సమస్యపై మండలంలో పర్యటించామన్నారు. గుమ్ములూరు గ్రామ పరిధిలోని రాయప్పునగర్, నాగులగుంట,దక్షణపాలెం, రావిగొప్పు, వద్దిపర్రు ప్రాంతాల్లో రైతులకు సాగునీరు అందక పంట పొలాలు ఆరిపోయాయన్నారు. కనీసం పంటకు ఎరువులు వేసే పరిస్థితి లేదన్నారు. పలువురు కౌలురైతులు మాట్లాడుతూ దాళ్వా పంటకు వెంట వెంటనే ఎరువులు వేయాలని, కుదురు పొట్టదశలో నీరు లేకపోతే ఎదుగుదల, దిగుబడిపై ప్రభావం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారన్నారు. తక్షణమే సాగునీరు విడుదల చేయాలని



అన్నారు. ఇంజన్లు వేయకుండా అధికారులు చర్యలు తీసుకొని చివరి భూములకు నీరందేలా చూడాలని కోరుతూ ఇరిగేషన్ డి.ఇ వెంకటనారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అధికారులు గురువారం నుండి వంతు విడుదల చేస్తామని పూర్తి స్థాయిలో సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు జి. పిలీఫ్, జి.పండు, కె.జోషి,ఎస్.నాగేశ్వరరావు ఎం.త్రిమూర్తులు, జి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, మద్యం సీసాల స్వాధీనం.

పాలకొల్లు, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: పాలకొల్లు మండలం వెంకటాపురం గ్రామంలో కె సంజీవి అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మొక్కులు చెల్లించిన జనసైనికులు

వేలేరుపాడు, ప్రభాత వార్త : 2024 ఎన్నికల్లో చిర్రి బాలరాజు గెలవాలని వేలేరుపాడు కి చెందిన జనసేన మండల అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి మేచినేని. సంజయ్, సోషల్ మీడియా ఇంచార్జి కొవ్వాల. క్రాంతికుమార్ తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న (అంజనేయ స్వామి )మొక్కుకోవడం జరిగింది. ఆ మొక్కులను శివరాత్రి నాడు ఇరువురు తలనిలాలు కొండగట్టులో స్వామి వారికి సమర్పించారు.ఈ సందర్భంగా మేచినేని సంజయ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొనిదేల పవన్ కళ్యాణ్ కి ఇష్టదైవం కొండగట్టు అంజన్న అని, ఏ కార్యక్రమం తలపెట్టిన ఇక్కడ నుండే మొదలు పెట్టి విజయలు పొందడం జరుగుతుంది. ఈరోజు ఈ మొక్కులు తీర్చుకోవడం చాలా ఆనందం గా ఉన్నది అన్నారు. అదేవిధంగా అయోధ్యలో ఉన్న రాములవారిని దర్శించుకోవడం జరిగింది, మరియు 144 సంవత్సరాలకొక్కసారి వచ్చే కుంభమేలా ప్రయాగరాజ్ లో ఉన్న



త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించడం, వారణాసి లో ఉన్న ఆలయాలను కుడా దర్శించుకోవడం జరిగింది అని అన్నారు. ఈ పర్యటనలో వేలేరుపాడు బీజేపీ నాయకులు ములకలపల్లి. నరసింహారావు, జనసేన కార్యదర్శి కమ్మచిచ్చు. కిరణ్, హుస్సేన్ కలిసి అందరూ వెళ్లడం జరిగింది.

# శివనామస్మరణతో మారుమోగిన దేవాలయాలు

వేలేరుపాడు, ప్రభాత వార్త : మహాశివరాత్రి పర్వదినానికి వేలేరుపాడు మండలంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి . శివకాశిపురం లోని శ్రీ భవాని మల్లేశ్వర స్వామి ఆలయం అదేవిధంగా రుద్రంకోటంలోని శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి ఆలయం, కటుకూరు లోని ప్రముఖ పుణ్యక్షేత్రం, భూదేవిపేట గ్రామంలో శ్రీ చాముండేశ్వరి ఆలయాలలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకున్నారు. విద్యుత్ దీప కాంతులతో ఆలయాలు మెరిసిపోయాయి .తెల్లవారుజాము నుంచే వచ్చిన భక్తులు గోదావరి తీరంలో పుణ్య స్థానాలను ఆచరించారు. బోలా శంకరుని దర్శనానికి తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్న సంతర్పణ ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ వారు. ఆ మహా శివుని దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు భక్తులు. కటుకూరు దేవాలయం వద్ద మెడికల్ షాపు రాము



ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు ఎస్ఐ రామారావు. మహా శివుని సన్నిధిలో చలువ పందిర్లలో సేద తీరారు భక్తులు. కన్నుల పండగగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు భక్తులు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు దేవాలయాల వద్ద ఏర్పాటులను ఆయా దేవాలయాల కమిటీ మెంబర్లు,ఎస్సై రామారావు,తాహసిల్దార్ డి.వి సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీహరి దగ్గరుండి పర్యవేక్షించారు.

## అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీ 25వ వార్షికోత్సవం

**ఏలూరు రూరల్, ఫిబ్రవరి–25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే వైద్యరంగంలో అత్యంత అడ్వాన్స్ టెక్నాలజీ తో వైద్య రంగంలోనే అనేక నూతన రికార్డులను సృష్టిస్తూ దూసుకుపోతున్న దెందులూరు నియోజకవర్గం పరిధిలోని సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీ 25వ వార్షికోత్సవాన్ని మంగళవారం మల్కాపురం పాలగుడెం పరిధిలోని ఆశ్రమం ఆసుపత్రి కాలేజీ ఆవరణలో అల్లూరి సీతారామరాజు మెడికల్ సైన్స్ అకాడమీ సంస్థల చైర్మన్ గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 25వ యానివర్సరీ నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు సైన్స్ అండ్ కాలేజీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఆశ్రమ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో 25 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ సైన్సెస్ కాలేజీలో 2019 సంవత్సరానికి చెందిన విద్యార్థులతో పాటు 25 వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ అండ్ సైన్స్ . ఎన్టీఆర్ యూనివర్సిటీ విజయవాడకు చెందిన వైస్ ఛాన్సర్ డాక్టర్ డీ ఎస్ వి ఎల్ నరసింహం .డైనమిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కే హనుమంతరావు . ఆర్ మెడికల్ సూపర్టెండెన్స్ డాక్టర్ కే శాంతయ్య . వైస్ ప్రిన్సిపల్ అకాడమిక్ డాక్టర్ వెంకట వేణుగోపాలరాజు ఆధ్వర్యంలో ఆశ్రమ ఆస్పత్రి సాధించిన విజయాలను కొనియాడారు.



# నత్త రామేశ్వరానికి పోటెత్తిన భక్తజనం...!

పెనుమంట్ర, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: మండలంలోని నత్త రామేశ్వరం పుణ్యక్షేత్రం మహా శివరాత్రి సందర్భంగా ఆలయానికి బుధవారం ఉదయం నుండి భక్తులు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. నత్తా రామేశ్వరం శైవ క్షేత్రానికి రాష్ట్రస్థాయిలో విశిష్ట స్థానం ఉంది. దీంతో రామేశ్వరుడికి తెల్లవారు జాము నుండే అభిషేకాలు, పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఈ క్షేత్రానికి మధ్యాహ్నం పన్నెండు తర్వాత వచ్చిన భక్తులు తాకిడి మరింత ఎక్కువ కావడంతో వారిని అదుపు చేయడం వాలంటీర్లకు కష్టంగా మారింది. ద్విచక్ర వాహనాలను ఆలయం వైపు వెళ్లకుండా పెనుమంట్ర–తాడేపల్లిగూడెంలో ఉన్న ఆలయం ముఖద్వారం వద్ద ఆపకుండా వదిలేయడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని స్థానికులు వాపోయారు. మధ్యాహ్నం నుండి జరిగిన జరిగిన రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ రథోత్సవాన్ని చూడ్డానికి పలువురు భక్తులు ఎగబడ్డారు. ఇదిలా ఉంటే సాయంత్రానికి దాదాపు 50 వేల భక్తులు స్వామి వారిని దర్శనం



చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రెవిన్యూ, పోలీస్, పంచాయితీ అధికారులు, సిబ్బంది చక్కగా ఏర్పాట్లు చేశారు. మండలం అంతటా మహా శివరాత్రి వైభవం ఉదయం నుండి కనబడింది.మార్టేరు, నెగ్గిపూడి, ఆలమూరు, పోలమూరు, మాముదూరు, జుత్తిగ గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు విశేష పూజలు, అభిషేకాలు చేశారు.

## భక్తులు దైవ దర్శనంతోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా దైవకార్యంగా భావించాలి

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :ఎన్నో ప్రాంతాల నుంచి దైవ దర్శనము కోసం భక్తులు వస్తూ ఉంటారని, దైవ దర్శనం తోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా దైవకార్యంగా భావించాలని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ కార్యదర్శి నందమూరి రాజేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమేశ్వర స్వామి దేవస్థానం వద్ద భక్తులకు గుడ్డ సంచులను అందించారు. రాజేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతోనే చాలామంది జీవనం సాగిస్తున్నారని, మార్పు అనేది త్వరగా రావాలని కోరారు. ప్రచార కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భక్తులుగా ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ ను నిషేధించాలని, గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. శివరాత్రి మహెూత్సవంలో జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వాడకంపై నిషేధంపై ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నామని అన్నారు. అనంతరం భక్తులకు గుడ్డ సంచులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు మల్లేశ్వరరావు, గోపిశెట్టి కృష్ణ, కెప్టెన్ శేఖర్, సత్యసాయి సేవా సమితి సభ్యులు రాయప్రోలు చలపతి, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్‌బెల్ మోగుతోంది !



ఆ స్కూల్లో ఇంటర్వెల్, లంచ్, ముగింపు బెల్ మాత్రమే కాదు, అదనంగా మరో రెండుసార్లు మోగుతుంది. అదే వాటర్ బెల్. ఈ శబ్దం వినిపించిన వెంటనే పిల్లలు, ఉపాధ్యాయులు, స్టాఫ్ అంతా బిలబిలమంటూ తరగతి గదుల్లోంచి పాఠశాల ఆవరణలోకి చేరుకుంటారు. తమతో తెచ్చుకున్న మంచినీళ్లు తాగి, తిరిగి తరగతులకెళతారు. రాజన్నసిరిసిల్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జనవరి 30 నుంచి ఈ బెల్ మోగడం మొదలైంది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. అనూరాధ ఇటీవల డిహైడ్రేషన్‌కు సంబంధించి తీవ్ర అనారోగ్య సమస్య ఎదుర్కొన్నారు. అనుభవమే ఆమెను స్కూల్లో వాటర్‌బెల్ ప్రారంభించేలా చేసింది. వేసవిలో శరీరానికి నీటి అవసరం పెరుగుతుంది. పిల్లలకు దీన్ని అలవాటు చేయడానికి ఈమె చేసిన ప్రయత్నం ప్రస్తుతం అందరినీ డీహైడ్రేషన్ నుంచి దూరంగా ఉంచుతోంది. శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలో,



ఎలక్ట్రోలైట్లను మెరుగుపరిచేందుకూ, అమత్వం వంటివాటిని అరికట్టేందుకూ నీళ్లు తాగడం ఎంతో అవసరం. ఉదయం 10.45, మధ్యాహ్నం 2.45కు మోగే ఈ వాటర్ బెల్ ఇప్పుడు అందరినీ తగినంతగా తీసుకునేలా చేస్తోంది. అంతేకాదు. ఈ చిన్నచిన్న విరామాలు పిల్లలకు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి. తిరిగి వాళ్లను చదువుకు సిద్ధం చేస్తాయంటారీమె ఈ వాటర్‌బెల్ దాదాపు రెండేళ్లక్రితం కేరళ పాఠశాలలో తొలిసారిగా మోగగా, ఆపై తెలంగాణాస ఒడిశా, కర్ణాటక రాష్ట్రాల్లో పలు పాఠశాలల్లోనూ మొదలైంది. అయితే దేశంలో దీన్నొక నియమంగా పాటిస్తే విద్యార్థుల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందేమో కదూ !

## ఊబ 'కాయకల్ప' చికిత్స ..

**'మీరు ముగ్గురికి సహాయం చేయండి.. వారిలో ఒక్కొక్కరినీ మరో ముగ్గురికి సహాయం చేయమని చెప్పండి..అంటాడు స్టాలిన్ సినిమాలో చిరంజీవి. 'మన్ కీ బాత్' వేదికగా ఈ ఆరోగ్య సమస్యపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, 'మన్ కీ బాత్' వేదికగా మీరూ పదిమందిని నామినేట్ చేయండి.. వారిలో ఒక్కొక్కరినీ పది మందిని నామినేట్ చేయమని చెప్పాలనుకుంటున్నారా..?. మరి, వాళ్లెవరు?**

ఆయా రంగాల్లో రాణిస్తూ తమ చుట్టూ ఉన్న వాళ్లలో స్ఫూర్తి నింపుతుంటారు కొందరు. అంతేకాదు.. తమ ఆహారపుటలవాట్లు, జీవన శైలితోనూ అందరిలో ఆరోగ్య స్పృహ పెంచుతుంటారు. ఊబకాయంపై పోరులో భాగంగా అలాంటి పదిమందిని ఎంపిక చేసుకున్నారు మోదీ వాళ్లను నామినేట్ చేస్తూ.. ఈ దీర్ఘకాలిక అనారోగ్యంపై అందరిలో అవగాహన కల్పించేలా ఒక్కొక్కరికి మరో పదిమందిని నియమించాలని నిర్ణయించారు. ఈ పది మందిలో నలుగురు మహిళా ప్రముఖులు. వారిలో వితరణశీలి రచయిత్రి సుధామూర్తి, షూటర్ మనూ భాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, గాయని శ్రేయా ఘోషల్ ఉన్నారు. వీరంతా తమ రంగాల్లో రాణిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తూ.. నేటితరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**శాకాహారిని.. ఇంటి వంటే తింట !** సుధామూర్తి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి అర్ధాంగిగానే కాదు. సమాజ సేవకురాలిగా, వితరణశీలిగా, రచయిత్రిగా తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారామె. రాజ్యసభ సభ్యురాలైన ఆమెకు ప్రస్తుతం 74 ఏళ్ళు ఈ వయసులోనూ ఆరోగ్యకరమైన జీవితం గడుపుతున్నారామె. ఓవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే.. మరోవైపు రచయిత్రిగానూ సమాజంలో స్ఫూర్తి నింపే పుస్తకాలెన్నో రాస్తున్నారు సుధ. అయితే 'ఈ వయసులోనూ ఇంత ఆరోగ్యంగా, ఉత్సాహంగా.. ఇది మీకెలా సాధ్యం?' అని అడిగితే



తాను పాటించే ఆహార నియమాలే కారణమని చెబుతారామె. స్వతహాగా శాకాహారి అయిన సుధ. ఇంటి తప్ప బయటి ఫుడ్ జోలికి వెళ్లరట ఇక మహిళలూ తమ ఆరోగ్యంపై పూర్తి దృష్టి పెట్టా లని తరచుగా సూచించే ఆమె ఈమధ్యే ఓ సందర్భంలో తన ఆహారపుటలవాట్ల గురించి ఇలా పంచుకున్నారు. నేను బాగా వంట చేయగలనని చెప్పాను కానీ.. వంటలో ప్రాథమిక మెలకువలు మాత్రం నాకు బాగా ఇంట్లో ఒక్కదాన్ని ఉన్నా, పని మీద బయటికి వెళ్లాలనుకున్నా.. ఇంటి భోజనమే వెంట తీసుకెళ్తానే తప్ప బయట అస్సలు తినను పరోటా, పప్పు, సబ్జీ, సాంబార్, బాగా వండుతా కానీ బొబ్బట్లు కొన్ని ప్రత్యేకంగా తయారు చేసే స్వీట్ ఐటమ్స్ వండటం నాకు రాదు. నేను పూర్తి శాకాహారిని, కోడిగుడ్డు, ఆఖరికి వెల్లుల్లి కూడా తినను. ఇది ఎక్కడికైనా బయటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి ఆహారం తినాలంటే భయమేస్తుంది. ఎందుకంటే వెజ్, నాన్వెజ్ వంటకాలకు ఒకే స్పూన్ వాడతారేమోనన్న సందేహం కలుగుతుంది. అందుకే. ఎక్కడికెళ్లినా ఇంట్లో తయారుచేసుకున్న ఆహార పదార్థాలకు సంబంధించిన ఓ బ్యాగ్ నాతో పాటు ఉండాల్సిందే! ఒకవేళ ఎక్కువ రోజులు ఉండాల్సి వస్తే. కొన్ని ముడిసరుకులు, చిన్న కుక్కర్ వంటివీ వెంట తీసుకెళ్తా మా నాన్నమ్మ కూడా ఇలాగే తీసుకెళ్లేది అదే అలవాటు నాకొచ్చింది. అలాగే నాకు స్వీట్లంటే చాలా ఇష్టం. అయితే వాటిలో చక్కెర లేకుండా సహజసిద్ధ మైన స్వీట్స్ ఆరోగ్యకరంగా తయారు చేసినవైతే తింటే వంటకాల్లో నూనె తక్కువగా వాడతా. మీరూ ఆహారపుటలవాట్ల విషయంలో ఇలాంటి సింపుల్ చిట్కాలు పాటిస్తే భవిష్యత్తులో ఊబకాయం వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదమే ఉండదు. అలాగే రోజూ అరగంట వ్యాయామం చేయడం.. యోగా, ధ్యానం చేయడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక నేను ఏ విషయం గురించీ ఎక్కువగా ఆలోచించను.. బాధపడను. సాధ్యాసాధ్యాలు, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనే ఏ నిర్ణయమైనా తీసుకుంటా. అందుకే ఒత్తిడి లేకుండా హ్యాపీగా ఉంటా.. అంటోన్న సుధ... ప్రధాని పిలుపు మేరకు కిరణ్ మజుందార్ షా, పీటీ ఉష, ముఖేష్ భన్సల్, కిరణ్ బేడీ, అనిల్ కుంబ్లే, వెంకటేశ్ ప్రసాద్, తేజస్వీ సూర్య, మృణాళిని దేశ్ ముఖ్, అమిష్ త్రిపాఠి, ఎస్. గురుమూర్తిలను నామినేట్ చేశారు.

**'యోగా'తో రోజు ప్రారంభిస్తా..** ప్యారిస్ ఒలింపిక్స్‌లో రజత, కాంస్య పతకాలు గెలుచుకొని.. ఒకే టోర్నీలో రెండు పతకాలు కొల్లగొట్టిన భారత షూటర్‌గా చరిత్ర సృష్టించిన భామ, తన ఆటతీరుతో ఎంతోమంది అమ్మాయిల షూటింగ్ కెరీర్‌గా ఎంచుకునే స్ఫూర్తి నింపిన ఆమె.. డైట్, వ్యాయామాల్లో అస్సలు రాజీపడనంటోంది. అంతేకాదు.. యోగాసనాల తోను ప్రారంభిస్తానం టోంది షూటర్. ఒక క్రీడాకారిణికి ఏకాగ్రత, మానసిక ప్రశాంతత చాలా ముఖ్యం. అందుకే.. ఈ యోగానీ సొంతం రోజూ ఉదయం సనాలు వేస్తాను. నేను శాకాహారిని, ప్రొటీన్లు, మంచి కొవ్వులు అధికంగా, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటే కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారమే తింటాను. పండ్లు, కూరగాయలు, తృణధాన్యా లకు అధిక ప్రాధాన్యమిస్తాను. ప్రాసెస్ చేసిన పదార్థాలు, చక్కెరల్ని పూర్తి దూరం పెడతా. ఫిట్గా ఉండేం దుకు రోజూ ఆరు గంటల పాటు జిమ్లో చెమటోడ్చుతాను. ప్రస్తుతం మన సమాజంలో ఊబకాయం అతి పెద్ద సవాలుగా మారింది. అయితే చక్కటి జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లతో ఈ సమస్యను సమూలంగా నిర్మూలించవచ్చు. ఊబకాయంపై అవగాహన కల్పించేందుకు మోదీజీ నన్ను నామినేట్ చేయడం సంతోషంగా ఉంది. నా వంతుగా ఈ సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నించా అని చెబుతోంది మను.



**30 కిలోలు తగ్గడమే నా లక్ష్యం! ...** శ్రేయ ఘోషల్. ఎన్నో మధురమైన పాటలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచింది బాలీవుడ్ గాయని. తన శ్రావ్యమైన గొంతుతో కోట్లాదిమందిని రుణింపచేస్తూ ఉత్తమ గాయనిగా పేరు గడించింది. బ్యూటిఫుల్ సింగర్, అయితే గాయకులంటే సాధారణంగా పలు ఆరోగ్యకరమైన ఆహారపురించట్లు పాటించడం చూస్తుంటాం. ఈ గొంతుపై ప్రతికూల ప్రభావం పడకుండా పక్కగా ఉంటారు వీళ్లు ఇలాంటి కచ్చితమైన డైట్, ఆరోగ్యకరమైన జీవనశైలి అతని కెరీర్‌లో, ఇటు వ్యక్తిగతంగా రాణించేలా చేస్తుంది. శ్రేయ. "ఈ ఏడాది నేను సుమారు 30 కిలోలు తగ్గిస్తాను. అందుకోసం ప్రస్తుతం కఠినమైన వ్యాయాను నియమాలు పాటిస్తున్నాను. ఈ విధంగానే నాకెంతో ఇష్టమైన పిజా, ఇతర ప్రాసెస్ట్ ఫుడ్స్ పూర్తిగా దూరం పెట్టేశా. ఇక ఉదయం అల్పాహారంలో భాగంగా పాలలో నాలుగు కార్న్ ఫ్లేక్స్ వేసుకొని తింటే లేదంటే వెన్న రాసిన బ్రెడ్ తీసుకుంటా, కాస్త ఆలస్యంగా ఆల్పారం తీసుకుంటే మాత్రం రెండు చప్పున తాగుతా. చపాతీలు.. లేదంటే సాయంత్రం పూట సీజనల్ పండ్లను స్నాక్‌గా తీసుకుంటా,



రాత్రి భోజనంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారమే తీసుకుంటా, ఏ పూటైనా ఇంట్లో తయారుచేసిన ఆహారానికే ప్రాధాన్య మిస్తాను.. అంటూ ప్రధాని పిలుపు మేరకు ఊబకాయంపై అవగాహన కల్పించేం దుకు సిద్ధమైన శ్రేయ వంతుగా అందరిలో ఆరోగ్య స్పృహ పెంచే అవకాశం రావడం సంతోషంగా ఉందంటోంది.

**నూనెల వాడకం తగ్గించాలి!..** టోక్యో ఒలింపిక్స్‌లో మోత మోగించిన మీరాబాయి దాను ప్యారిస్ కొద్దిలో పతకం చేజార్చుక ఈ డోర్నీలో గాయం నొప్పితోనే జరుపుకున్న మీరా తన పోరాటపటిమతో శభాష్ అనిపించుకుంది. పోటీల్లో భాగంగా టన్నుల కొద్దీ బరువు ఎత్తే ఈ వెయిట్‌మస్టర్‌ను ప్రధాని మోదీ ఊబకాయంపై అవగాహన కల్పించే ఈ బృహత్తర కార్యక్రమం లో బాగం చేశారు. విశ్వ వేదికపై పలుమార్లు సత్తా చాటిన ఆమె.. ఈ కొత్త బాధ్యతను ఓ గౌరవంగా స్వీకరిస్తున్నట్లు చెబుతోంది. అట్లే మన ఆరోగ్యాన్ని నిర్ణ యిస్తాయి. పోషకాలతో కూడిన ఆహారం తినాలి. నేనైతే ట్రిక్ ఫాస్ట్ గుర్తు, రెండు బ్రెడ్ ముక్కలు, అవకాడో, ఐదు రకాల పండ్లు తింటాను. ఆ చేపలు, సలాడ్స్, డిన్నర్లో మాంసం, కూరగాయలు లాగిస్తాను. ఇవే నేను



ఆరోగ్యంగా, సిటీగా ఉండటంలో నాకు సహాయ పడుతున్నాయి. అలాగే అధిక నూనెల వాడకం వల్ల చాలా మంది తమ ఆరోగ్య లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారు. అంతేకాదు.. ఈ అలవాటు భవిష్యత్తులో ఊబకాయం బారిన పడేలా చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ నూనెల వాడకాన్ని తగ్గించాలి. మోదీజీ పిలుపు మేరకు ఊబకాయంపై పోరాటం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఈ కొత్త బాధ్యతను గౌరవంగా ఇష్టపడతా. ఆరోగ్యకరమైన అలవాట్లు, శారీరక దృఢత్వంతో ఎలాంటి అనారోగ్యాన్నైనా దూరం చేసుకోవచ్చు.. అందుకే ప్రతి ఒక్కరూ చక్కటి పోషకాహారం, వ్యాయామాలు తమ రోటీన్‌లో చేర్చుకోవాలి. అంటోన్న మీరా.. మనికా బాత్రా: అవనీ లేఖరా సైనా నెహ్వాల్, లౌవ్లీనా బోర్గోహైన్, రాణి రాంపాల్, ఇతర 10 మంది క్రీడాకారిణులను ఈ క్యాంపెయిన్ కోసం నామినేట్ చేసింది.

## ముడిపిన్నుల సోయగం

ఫ్యాషన్ ష్యాషన్



ప్రాచీన భారతీయ సంప్రదాయ ఆభరణాల డిజైన్లకు నేటి ఫ్యాషన్‌లోనూ ప్రముఖ పాత్ర ఉంటోంది. అటువంటివే ఈ బన్‌పిన్స్ శిరోజాల ఆభరణాలుగా నాటి నుంచి నేటి వరకూ పడతుల మనసునుదోచుకుంటున్నాయివి. టెంపుల్ స్టైల్, యాంటిక నడిజైన్ ఓ పచ్చలు, కెంపులు, ముత్యాలు పొదిగిన ఇవి కురుల్లో అందంగా ఒదిగిపోతున్నాయి. వివాహాది శుభకార్యాల్లో సంప్రదాయ దుస్తులపైనే కాదు, ఆధునిక వస్త్రశైలికీ ఇట్టే నప్పేస్తున్నాయి. ఈ ముడిపిన్నుల సోయగం భలేగుంది కదూ !















## రక్తపోటు అదుపులో..

కూర, చారు, పచ్చడి, పిండివంటలు.. ఇలా చాలా వాటిల్లో జీలకర్ర వాడతాం. కానీ నల్లజీలకర్ర మనకు పెద్దగా పరిచయం లేదు. ఇదెంతోశ్రేష్టమని ఆరోగ్య నిపుణులూ చెబుతున్నారు. ఎందుకంటే..

- నల్లజీలకర్రలో మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, భాస్వరం, క్యాల్షియం, జింక్ విస్తారంగా ఉండటం వల్ల శరీరానికి మేలు చేస్తుంది..
- కడుపులో చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తుంది. అల్సర్లను రానివ్వదు. బరువు లేకుండా నిరోధిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.
- జలుబూ, దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ ఇబ్బందులు రాకుండా కాపాడుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాలేయాన్ని సంరక్షిస్తుంది. నిర్మాణాల్లో రాళ్లు ఏర్పడకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.



- రక్తపోటు అదుపులో ఉంటుంది. నెలసరి సమయంలో కడుపు నొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి.
- అలర్జీలకు ఔషధంగా పనిచేస్తుంది. ముక్కుపుటాల దగ్గర నల్లజీలకర్ర తైలం రెండు చుక్కలు రాస్తే డస్ట్ అలర్జీ రాదు..

## నిపుణుల చికిత్స అవసరం

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : నేను ఒక పాఠశాలలో టీచరుగా ఉన్నాను. చదువులో వెనుక బడు తున్న పిల్లలతో మాట్లాడి సలహా ఇచ్చే బాధ్యత నాకు అప్పగించారు. బి.ఇడిలో సైకా లజీ సబ్జెక్టునకూడా ఉండటం వల్ల పిల్లల సమస్య లను అర్థం చేసుకుని మంచి సలహాలు ఇవ్వ వచ్చని భావించాను. అయితే కొంతమందిని అర్థం చేసుకోలేక పోతున్నాను. అలాగే నేను ఇచ్చే సలహాలు కొందరికి పని చేయ డం లేదు. ప్రస్తుతం నా వద్దకు వచ్చే పిల్లల్లో 10వ తరగతివారే ఎక్కువగా ఉన్నారు. మా ఇంటి వద్ద ట్యూషన్‌కు కొందరు ఇంటర్ మీడియట్ పిల్లలు వస్తుంటారు. ఎక్కువ మంది చదివింది పరీక్షల సమయంలో మరచిపోతుంటామని చెపుతున్నారు. వారికి జ్ఞాపకం పెట్టుకోవడానికి అనువైన కొన్ని పద్ధతులు చెప్పినప్పటికి ప్రయోజనం లేకుండా పోతున్నది. అతికొద్ది మంది పరీక్షల సమయంలో విపరీతమైన తలనొప్పికి గురవుతు న్నట్టు, వాంతులు అవుతున్నట్టు చెప్పారు. కొద్ది మందిలో గుండెదడ వస్తోంది. ఇదిలా ఉండగా నలుగురు పిల్లలు మద్యం సేవించడం అలవాటు చేసుకున్నారు. ఇందులో ఒక అమ్మాయి కూడా ఉంది. ఇంట్లో తల్లితండ్రులను ఏమార్చి, అబద్ధాలు చెప్పి ఎలాగోలా డబ్బు తెచ్చుకుని తాగు తున్నామని చెప్పారు. ఒక అబ్బాయి అప్పుడప్పుడు ఇంట్లో దొంగతనం చేస్తు న్నట్లు చెప్పారు. వారికి ఎంత హితోపదేశం చేసినా మద్యం వ్యసనం మానలేక పోతున్నారు. ఇలాంటి పిల్లల్లో మతిమరుపు పోగొట్టడానికి మద్యం మాన్పించడానికి తగిన మార్గం చూపండి. - సోదరి, కాకినాడ .



జవాబు : అమ్మా, మీరు పిల్లల్లో మార్పుతీసుకుని రావడానికి పూర్తిగా తెలుసుకుని, తగిన విధంగా కౌన్సెలింగ్ చేయడం అంత సులభం కాదు. ముందు కారణాలు తెలుసుకుని తగిన పరిష్కారమార్గాలు చూపాలి. పిల్లలు పరీక్షలో మరచి పోవడానికి నిద్రలేమి, మానసిక ఒత్తిడి, భయం ఆందోళన డిప్రెషన్, నీరసం, నిస్సత్తువలాంటి ఏదో ఒకటి లేక కొన్ని కారణం కావచ్చు. కాబట్టి వారితో మాట్లాడే సమయంలో అన్ని విషయాలు తెలుసుకుంటే పరిష్కార మార్గం చూపడం సులభం అవుతుంది. తలనొప్పి వాంతులు అవుతున్న వారిలో తీవ్రమైన ఒత్తిడి లేదా నిద్రలేమి ప్రధాన కారణం ఉండ వచ్చు. లేదా ఇతర కారణాలు ఉండవచ్చు. మీకు అర్థం కానప్పుడు నిపుణుల వద్దకు పంపడం మేలు. కాగా వ్యసనాల నుంచి బయట పడేయ డానికి సానుకూల ప్రేరణ, లక్ష్యం నిర్దేశం, అభి రుచులు ఉపయోగ పడుతాయి. తాగుడు మానటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేయండి. చెడు అలవాట్లులేని వారి మధ్య ఉండేలా చూడండి. తాగాలి అనిపించనపుడు కాఫీ తాగడం లేదా ఏదైనా జ్యూస్ తాగడం ఏదైనా తినడం వల్ల కోర్కె తగ్గుతుంది. ధ్యానం కూడా ఉపయుక్తంగా ఉంటుంది. ఇలాంటి చిట్కాలు ఫలితం ఇవ్వనప్పుడు నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అవసరం.

## పైనాపిల్ కేసరి



**కావలసినవి:** ఉప్మారవ్వ, పైనాపిల్ ముక్కలు, పంచదార కప్పు చొప్పున, నెయ్యి ముప్పావు కప్పు, బాదం, జీడ పప్పులు చారెడు, కిస్మిస్ 2 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి పావు చెంచా, కుంకుమపువ్వు కొద్దిగా, పసుపు రంగు ఫుడ్ కలర్ కొద్దిగా

**తయారీ:** ప్యాన్‌లో 2 చెంచాల నెయ్యి వేడయ్యాక.. కిస్మిస్, బాదం, జీడిపప్పులను వేయించి పళ్లెంలోకి తీయాలి. అదే నెయ్యిలో రవ్వను దోరగా వేయించాలి. మంచి వాసన వస్తుండగా ఉంచేయాలి. వెడల్పాటి కడాయిలో కాస్త నెయ్యి, పైనాపిల్ ముక్కలు వేసి మూడు నిమిషాలు వేయించాలి. అందులో పావు కప్పు పంచదార, 3 కప్పుల నీళ్లు జతచేసి, సన్న సెగ మీద ఉడికించాలి. ఇంకో 4 నిమిషాలయ్యాక.. వేయించిన రవ్వ, మిగిలిన పంచదార, కుంకుమపువ్వు, యాలకుల పొడి, ఫుడ్ కలర్ జోడించి ఉండలు కట్టకుండా కలియ తిప్పుతుండాలి. చక్కగా ఊడిందనుకున్నాక., కిస్మిస్, బాదం, జీడిపప్పులు కూడా వేసి సెగ తీయాలి.

## సాయీ భాగవతము

ఆధ్యాత్మికం

విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షము గడియారం వారి శివ భారతము, చిల్లర భావనారాయణరావు గారి షిరిడీ సాయీ భాగవతము ఈ శతాబ్దపు రామాయణ, భారత, భాగవతాలు. అనర్ఘ కావ్య త్రయం అని తెలిపారు ఈ తూమాటి సంజీవ రావుగారు శ్రీ చిల్లర భావనారాయణరావు గారి షిరిడీ సాయీ భాగవతంలో. ఆ సాయి చరితము జూన్ 28, 1996లో వెలువడింది. శ్రీ షిరిడీ సాయిబాబా జీవితంలోని యదార్థ సన్నివేశాలకు రసాత్మక రూపమే ఈ గ్రంథం. ఈ బృహత్ కావ్యంలో 108 ఆశ్వాసాలున్నాయి. ఒకొక్క ఆశ్వాసాన్ని ఒకొక్క పుష్పహారంగా భావించి రచించారు. రచయిత. ఆ విధంగా చూస్తే అష్టోత్తర స్తుతి రూపక పుష్పహార సమలంకృతం ఈ భాగవతం. ఈ భాగవతంలోని ఘట్టాలన్నీ మహనీయం, మనోహారం మేఘుడు



షిరిడీకి బోయి సాయి బాబాను చూచి- ఇల్లా మసీదు-తలకా సెల్లా ముడి కట్టు జడగా-చేత సటకామే నెల్లా కన్నీ-జపమా అల్లా మాలిక్క-శివుడగు టెట్లయ్యా? అని మనసులో భావించాడంటారు కవి. మేఘుడు కొన్ని దినాలు షిరిడీలోనే ఉండి ఆ తర్వాత త్రయంబకం వెళ్లాడు. అక్కడకు వెళ్లాలనే ప్రేరణ సాయి బాబా కలిగించినదే ! ఇక్కడ రచయిత చక్కని ఊహను చేశారు. శివుని మూడవ నేత్రం జ్ఞాన నేత్రుహారుని కడు భక్తి పూజింప గలిగి నాడతడు.. మార్పు వచ్చేవాని మనసునందు వానికి మనస్సులో మార్పు రావటానికే సాయి అతడిని అక్కడకు పంపాడు. ఇక మేఘునికి శివుడు సర్వత్రా కనిపించటం మొదలైంది. సాయిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే వారు సాయి స్వరూపంగా మారతారు. ఇది భ్రమర కీటక న్యాయం. సాయి చరిత్రను పుణ్య ప్రబంధంగా సంతరించి తెలుగు వారి పుణ్యాల పంట పండించారు శ్రీ చిల్లర వారు. వారి మాటలలోనే.. 'లోకేశ్వరా! సాయీశా ! కై కొమ్మా ! నీదు భక్త కథన కుసుమ మా లా కైంకర్యమ్మిది! నీ శ్రీ కంఠాలంకృతముగ! చేసితి! తండ్రీ!'

- యం.పి.సాయినాథ్

